క్లుప్తంగా

ప్రజలకు శుభ్రమైన తాగునీరు అందించాలి



బావిని పరిశీలిస్తున్న డీపీవో ఆశాలత

కాల్వశ్రీరాంపూర్: ప్రజలకు పరిశుభ్రమైన తాగునీటిని అందించాలని పెద్దపల్లి డీపీవో ఆశాలత పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా శనివారం కూనారం, మంగపేట గ్రామాల్లో డీపీవో పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో తాగునీటి సరఫరా, మిషన్ భగీరథ పైపులైన్లు, చేతి పంపుల నిర్వహణపై కార్యదర్శులను వాకబు చేశారు. వేసవి దృష్ట్యా గ్రామాల్లో నీటి కొరత లేకుండా చూడాలని, నీరు కలుషితం కాకుండా లీకేజీలను చెక్ చేసుకోవాలని ప్రజల ఆరోగ్యం కోసం రక్షిత మంచినీటిని సరఫరా చేసేందుకు కార్యదర్శులు తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు శైలజ, రాజ్‌కుమార్, పంపు డ్రైవర్లు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు ఏర్పాటు



కొనసాగుతున్న పునరుద్ధరణ పనులు

రామగుండం: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పర్యవేక్షణలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను శనివారం ఎంపీడీవో ఎం.ఏ.అలీం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎంపీడీవో రాయదండి, లింగాపూర్, కుందనపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఉన్న పోలింగ్ కేంద్రాలలో ప్రధానంగా వాష్‌రూమ్స్, తాగునీటి వసతి, విద్యుత్ సరఫరా తదితర అభివృద్ధి పనులను పరిశీలించారు.

బీఆర్‌ఎస్ నాయకుల వ్యాఖ్యలు సరికాదు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

రామగిరి: ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీపై బీఆర్‌ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు సరికాదని కాంగ్రెస్ గ్రామ నాయకులు అన్నారు. శనివారం మండలంలోని నాగెపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో గ్రామానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తమపై నమ్మకం ఉంచి మమ్మల్ని గెలిపిస్తే బీఆర్‌ఎస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు తీగల సమ్మయ్య, ఎరుకల ఓదెలు, గుర్రం ఫ్రాన్సిస్, తీగల సదానందం, సంతోష్, ప్రదీప్, సోమశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివరాహస్వామి ఆలయంలో పూజలు



పూజలు చేస్తున్న కార్పొరేటర్ రజిత

కమాన్‌పూర్: బీఆర్‌ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలవాలని కోరుతూ మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి ఆలయంలో శనివారం రామగుండం కార్పొరేటర్ బొడ్డు రజిత, పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.

వాహనాల తనిఖీ

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనాలు ముమ్మరం అయ్యాయి. శనివారం ఎన్నికల ప్రచారం సాయంత్రం ముగియడంతో ఎస్సై జి.అశోక్‌రెడ్డి నాయకత్వంలో ఓదెల, మడక, కనగర్తి, గుంపుల, గూడెం, ఇందుర్తి గ్రామాల్లో వాహనాలను తనిఖీ చేశారు. వరంగల్, జమ్మికుంట మీదుగా గుంపుల చెక్‌పోస్టు నుంచి సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్ వైపునకు వెళ్లే వాహనాలను తనిఖీ చేశారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తనిఖీలను ముమ్మరం చేసినట్లు తెలిపారు.

అక్కడ గోడ.. ఇక్కడ బోర్డు

- చిరు వ్యాపారులకు పొంతన లేని స్థలాల కేటాయింపు
- నెలరోజులైనా కానరాని చర్యలు
- న్యాయం చేయాలని వేడుకోలు



స్థలాలు ఆక్రమించరాదని బోర్డు ఏర్పాటు



వారసంత వద్ద ఎన్టీపీసీ యాజమాన్యం ఏర్పాటు చేసిన గోడ (ఫైల్)

జ్యోతినగర్: ఎన్టీపీసీ యాజమాన్యం వారసంత వద్ద గోడ కట్టారు. ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లో ఆర్ఎఫ్‌సీఎల్ యాజమాన్యం ఈ స్థలం ఎవరూ ఆక్రమించరాదని బోర్డు ఏర్పాటు చేయడంతో మేడిపల్లి సెంటర్‌లో నిర్మాణాలు కోల్పోయిన చిరు వ్యాపారులు ఆవేదన చెందుతున్నారు. రామగుండం కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో మేడిపల్లి సెంటర్‌లో అక్రమ నిర్మాణాలు ఉన్నాయని, గ్రీన్ బెల్ట్ స్థలమని నిర్మాణాలను కూల్చివేశారు. వారికి ప్రత్యామ్నాయంగా స్థలం కేటాయించాలని మున్సిపల్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొర పెట్టుకున్నారు.

ఎవరూ ఆక్రమించరాదని బోర్డు ఏర్పాటు

ఎన్టీపీసీ యాజమాన్యం వారసంత సమీపంలో చిరు వ్యాపారులకు స్థలం కేటాయించడం కోసం మార్కింగ్ చేస్తున్నారనే సమాచారంతో వారసంతకు ప్రహరీ నిర్మించారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ వ్యాపారులకు మద్దతుగా నిలవడంతో గోడను కూల్చివేశారు. ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లో చిరు వ్యాపారుల కోసం మున్సిపల్ అధికారులు మార్కింగ్ చేశారు. రామగుండం ఎరువుల కర్మాగారం అధికారులు 'ఈ స్థలం మాది.. ఎవరూ ఆక్రమించరాదు' అని బోర్డులను ఏర్పాటు చేశారు. దీంతో చిరు వ్యాపారులు ముందు నుయ్యి. వెనుక గొయ్యి అనే విధంగా మారిందని వాపోతున్నారు. నెల రోజుల నుంచి వ్యాపారాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు.

పొంతన లేని కేటాయింపు..

రామగుండం మున్సిపాలిటీ అధికారులు చిరు వ్యాపారులకు స్థలాల కేటాయింపులో ముందస్తుగా ఆయా సంస్థల అధికారులను సంప్రదించకుండా ఒంటెద్దు పోకడలతో మార్కింగ్ చేశారు. దీంతో వారు స్థలాలు తమవి అంటూ బోర్డులు ఏర్పాటు చేసుకుంటున్నారు.

మాకు న్యాయం చేయండి

రోజూ చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాం. అక్రమ నిర్మాణాలు అని మా దుకాణాలను కూల్చి వేశారు. మాకు బతుకుదెరువు కోసం స్థలం కేటాయింపు చేస్తామని తెలిపారు. నెల రోజులు అవుతున్నా మాకు ఇంకా స్థలాల కేటాయింపు చేయలేదు. మాకు న్యాయం చేయండి.

– సత్యనారాయణ, చిరు వ్యాపారి, మేడిపల్లి సెంటర్

కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయం

ఎలిగేడు: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. శనివారం మండలంలోని శివపల్లి, ధూళికట్ట, ముప్పిరితోట గ్రామాల్లో ఉపాధిహామీ పనుల వద్ద ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని అభ్యర్థించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల సంతోష్‌రావు, మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, బాలుసాని పరుశరాములుగౌడ్, పోల్సాని పుల్లారావు, బుద్దినేని వామన్‌రావు, మేచినేని శ్రీనివాసరావు, కొమురయ్యగౌడ్, కొమురయ్యయాదవ్, పెద్దపల్లి దేవరాజు, కోట లాలయ్యగౌడ్, భూసారపు రాజయ్యగౌడ్ పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్: కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి మద్దతుగా నిలవాలని పెద్దపల్లి, చెన్నూరు ఎమ్మెల్యేలు విజయరమణారావు, వివేక్ కోరారు. శనివారం పెద్దపల్లిలో క్రైస్తవ సంఘం నాయకులు, పాస్టర్లతో సమావేశమయ్యారు. పెద్దపల్లి మండలం హనుమంతునిపేటకు చెందిన పల్లె శాంతిరాజుకు చెందిన దేశస్వేచ్ఛ అనే సామాజిక పక్షపత్రికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. నాయకులు గంట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రామగిరి: పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. శనివారం మండలంలోని రత్నాపూర్, రామయ్యపల్లి, సెంటనరీకాలనీ, కల్వచర్ల, ఆదివారంపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సామాజిక రాజకీయ విశ్లేషకులు రాజు, జాతీయ విశిష్ట సేవారత్న అవార్డు గ్రహీత మధు, ఎంపీపీ ఆరెల్లి దేవక్క, జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, మాజీ జెడ్పీటీసీలు గంట వెంకటరమణారెడ్డి, మైదం భారతి పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్: పార్లమెంట్ ఎన్నికల ప్రచారం శనివారం ముగియడంతో కాంగ్రెస్ శ్రేణులు శనివారం బైక్‌ర్యాలీ నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, జెడ్పీటీసీ రామ్మూర్తి పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్‌లో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ నేతృత్వంలో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, నాయకులు మాదాసి సతీశ్, సబ్బని రాజమల్లు, ఓకె గౌడ్, సురేశ్, శ్రీనివాస్, దేవేందర్, రమేశ్, మొండయ్య పాల్గొన్నారు.



పెద్దపల్లిరూరల్: బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే విజయరమణారావు



కాల్వశ్రీరాంపూర్: బైక్ ర్యాలీ

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా కాలనీ, పోతన కాలనీ ఏరియాల్లో ఏఐటీయూసీ యూనియన్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ఎంపీ వంశీకృష్ణ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఏఐటీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుడు ప్రకాశ్, ఆర్జీ–2 బ్రాంచ్ కార్యదర్శి రవీందర్, తిరుపతి, రాజారత్నం, అన్నారావు పాల్గొన్నారు.

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించి ఎన్నికల ప్రచారం చేపట్టారు. అంతర్గాం మాజీ ఉపసర్పంచ్ ఇండిబిల్లి విజయ్, అబ్దుల్ మెహరాజొద్దీన్, కొత్తూరి ప్రవీణ్, మాడ నారాయణరెడ్డి, ఇండిబిల్లి రవీందర్, జమ్ముల రామారావు, ఆవుల గోపాల్‌యాదవ్, దుర్గం లింగయ్య, గర్మిళ్ల శ్రీనివాస్, దస్తగిరి, విష్ణు, ఆముల శ్రీనివాస్, గొర్రె చందు, ఇండిబిల్లి ఈశ్వర్ ఉన్నారు.

ముత్తారం: మండల కేంద్రమైన ముత్తారంలో శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్‌మోహన్‌రావు, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ స్థానికులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. మాజీ ఎంపీటీసీ మల్యాల చిన్న రాజయ్య, నాయకులు గాదం శ్రీను, కొల విజయ్, బుచ్చెంరావు, తాటిపాముల శంకర్, కేవీ చారి, అలుగం సంపత్ ఉన్నారు.

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు నాగులపల్లె, కుమ్మరికుంట, పెద్దాపూర్, తేలుకుంట, వడ్కాపూర్, కాచాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ బైక్ ర్యాలీ నిర్వహించారు. సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు. నాయకులు శ్రీనివాస్, సంజీవ్, శంకరయ్య, కొమురయ్య, కొమ్మ పోచాలు, బండి స్వామి, లింగయ్య, సంతోష్ ఉన్నారు.

ఎలిగేడు: మండల కేంద్రం నుంచి కాంగ్రెస్ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల సంతోష్‌రావు, నాయకులు బాలుసాని పరశురాములుగౌడ్, పోల్సాని పుల్లారావు, మేచినేని శ్రీనివాసరావు, తిరుమల్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, లాలయ్య, భూర్ల వెంకటసత్యం, అమ్ముల రమేశ్ పాల్గొన్నారు.

ఓదెల: మండలంలో కాంగ్రెస్ ప్రచారం జోరందుకుంది. మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో కొలనూర్, కనగర్తి, మడక, ఓదెల, పొత్కపల్లి, గుంపుల మీదుగా బైక్ ర్యాలీ కొనసాగింది. పొత్కపల్లి సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్, సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య, మాజీ ఎంపీటీసీ బోడకుంట చిన్నస్వామి, మాజీ ఉపసర్పంచు తీర్థాల వీరన్న, నాయకులు అల్లం సతీశ్, చిలుక హరికాంత్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్: మున్సిపల్ పదో వార్డులో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు అంతటి అన్నయ్యగౌడ్, మాజీ వార్డుసభ్యులు మేడి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కుమార్ కిషోర్, పల్లె సురేశ్, అబ్దుల్ మతిన్, మధు, అబ్దుల్ రహీం, మేడి శ్రీధర్‌గౌడ్, అంతటి లక్ష్మన్, విష్ణు, ఎండీ.వసీం, గుంటిసాయి, ఓరం సురేశ్, శ్రీకాంత్, నవీన్ పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి



రామగుండం: ట్రాక్టర్ నడుపుతున్న సంధ్యారాణి



ఓదెల: కొలనూర్‌లో బైక్ ర్యాలీ

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధిహామీ పనుల ప్రాంతానికి శనివారం బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, పాలకుర్తి జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి వెళ్లి కూలీలను కలిశారు. ఈ సందర్భంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం గోలివాడ గ్రామంలో ఆమె ట్రాక్టర్ నడుపుతూ చెరువు మట్టిని స్వయంగా తరలించారు. ప్రచారంలో బీజేపీ మండల అధ్యక్షుడు బాణాల స్వామి, బర్పటి నారాయణ, తమ్మణవేని మల్లేశ్, కొండన్న ఉన్నారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండంలో కదం తొక్కిన కాషాయ కార్యకర్తలు శనివారం ఎన్టీపీసీ మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీశ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్ వద్ద జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయకురాలు కందుల సంధ్యారాణి పాల్గొన్నారు. ధర్మపురి, కుమారస్వామి, స్వరూప, రాజు, మహేందర్ పాల్గొన్నారు.

ఎలిగేడు: మండలంలోని గ్రామ, గ్రామాన బీజేపీ శ్రేణులు శనివారం ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు కోదాటి వెంకటరమణారావు, నాయకులు కొక్కిరాల దామోదర్‌రావు, ఎర్ర మల్లేశం, భూసారపు భాస్కర్‌గౌడ్, వంగ శ్రీకర్, అడ్డగుంట తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

ఓదెలలో బీజేపీ బైక్‌ర్యాలీ

ఓదెల: మండలంలో బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌ను గెలిపించాలని బైక్ ర్యాలీ నిర్వహించారు. శనివారం మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొలనూర్, కనగర్తి మీదుగా ఇందుర్తి, పొత్కపల్లి, గుంపుల వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. నాయకులు కొండపాక నర్సింహచారి, కొత్త వెంకటరెడ్డి, పుల్లూరి పృథ్వీరాజ్, కుమార్ పాల్గొన్నారు.

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో బీజేపీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కొప్పుల మహేశ్ ఆధ్వర్యంలో యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. గుడిపాటి సంతోష్‌రెడ్డి, గుమ్మడి శంకరయ్య, మెండె రాజయ్య, వెల్పుల ఓదెలు పాల్గొన్నారు.

రామగిరి: బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌ను గెలిపించాలని మండల అధ్యక్షుడు ముల్మూరి శ్రీనివాస్ కోరారు. ఆదివారం సెంటనరీకాలనీలో పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్ ఆధ్వర్యంలో గోమాసకు మద్దతుగా ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. నాయకులు రమేశ్, కోమలత, పద్మ, రజిత, నారాయణ, శంకర్ పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి



ప్రచారం చేస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

రామగుండం: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పేర్కొంది. అంతర్గాం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శనివారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కొల్లూరి మల్లేశ్, ఐ.కృష్ణ, ఈ.నరేశ్, మేర్గు చంద్రయ్య, అబిద్నిగో, ఎడ్ల రవికుమార్, తమ్మనవేని రాజకొమురయ్య, ఆనంద్, నాగేశ్వరరావు ఉన్నారు.

'టెక్‌టాంగో ద స్పిరిట్ ఆఫ్ ఇంజనీరింగ్'



నృత్యం చేస్తున్న విద్యార్థులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీ కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 'టెక్ టాంగో ద స్పిరిట్ ఆఫ్ ఇంజనీరింగ్' పేరిట ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. ప్రతిభా నైపుణ్యాలున్న వారికి అవకాశాలు దక్కుతాయని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. విద్యార్థులు ఇచ్చిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. హెచ్‌వోడీ బూర్ల శ్రీనివాస్, ఏవో పవన్, సీఎస్సీ రమేశ్, పద్మ, వంశీ, షబానాబేగం, శ్రీధర్, శశికాంత్, సవిత, రేణుక, కిషోర్, హిమబిందు, స్వాతి, రాకేశ్, తిరుమల, చంద్రమౌళి ఉన్నారు.

కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలి



బైక్ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



పాలకుర్తి: బసంత్‌నగర్‌లో ప్రచారం

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని ప్రధాన రహదారులపై శనివారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌రూరల్: బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఉపాధిహామీ కూలీలను కోరారు. సుల్తానాబాద్ మండలం కనుకుల, సుద్దాల గ్రామాల్లో శనివారం ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ బాలాజీరావు, నాయకులు కర్రె కుమారస్వామి, శ్రీనివాస్, రాజేశం, అశోక్, రమేశ్ ఉన్నారు.

కారుగుర్తుకు ఓటు వేయండి

ఎలిగేడు: బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్న సమయంలో సీఎం కేసీఆర్ పేదల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. శనివారం మండలంలోని సుల్తాన్‌పూర్, ఎలిగేడు, ధూళికట్ట గ్రామాల్లో ప్రచారం చేశారు. ఎంపీపీ దంపతులు తానిపర్తి స్రవంతి, మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, ప్రవీణ్, సుధాకర్‌రావు, కనుకయ్య, కొమురయ్య, రమేశ్, పోచయ్య, బాపయ్య, రాజకొమురయ్య పాల్గొన్నారు.

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని రాయదండి గ్రామంలో శనివారం బీఆర్‌ఎస్ నాయకులు నమూనా బ్యాలెట్‌తో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కేంద్ర ఎన్నికల సంఘం రూపొందించిన ఎంపీ అభ్యర్థుల నమూనా బ్యాలెట్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గుర్తు కారుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ సర్పంచ్ ధర్మాజీ కృష్ణ ఉన్నారు.

పాలకుర్తి: మండల పరిధిలోని గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా శనివారం స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండల కోఆప్షన్ సభ్యులు మహ్మద్ సర్వర్‌పాషా, మండల మైనార్టీ విభాగం మహిళా అధ్యక్షురాలు హసీనాబేగం ఆధ్వర్యంలో బసంత్‌నగర్‌లో ప్రచారం చేశారు. కన్నాలలో ఎంపీటీసీ అతిక్, గ్రామశాఖ అధ్యక్షుడు ఖాదర్ పాషా ఆధ్వర్యంలో, కుక్కలగూడూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ గోండ్ర చందర్, ఈసాలతక్కళ్లపల్లిలో వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. తాటిపాముల లక్ష్మణ్, బుర్ర మధునయ్య, బెక్కం రవి, ముల్కల కొమురయ్య, తీగల కొమురయ్య, హుస్సేన్ పాల్గొన్నారు.

ముత్తారం: మండలంలోని లక్కారంలో శనివారం మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి బీఆర్‌ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. అగ్గిమల్ల సతీశ్, మాదాసి రమేశ్, బర్ల కుమార్, మధునయ్య, బుచ్చయ్య, గుర్రాల రాజయ్య, శంకర్, రాజబాబు పాల్గొన్నారు.

కమాన్‌పూర్: బీఆర్‌ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో నాయకులు తాటికొండ శంకర్, బొమ్మగాని అనిల్, గుర్రం లక్ష్మిమల్లు, నీలం సరిత, పొన్నం రాజేశ్వరి, ఆకుల గట్టయ్య, కొట్టె భూమయ్య, బొల్లపెల్లి శంకర్‌గౌడ్, నీలం శ్రీనివాస్, కొండ వెంకటేశ్, పోలుదాసరి సాయికుమార్ పాల్గొన్నారు.

జూలపల్లి: బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రఘువీర్‌సింగ్ కోరారు. మండలంలోని బాలరాజుపల్లెలో ప్రచారం చేశారు. కంది చుక్కారెడ్డి, తమ్మడవేని మల్లేశం, ర్యాకం భాస్కర్, కోరుకంటి సంతోష్, రాయమల్లు, తొగరి నరేశ్, కంకణాల వెంకటేశ్, కలెపల్లి అంజయ్య ఉన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



పార్టీ కండువా కప్పుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

మంథని: నియోజకవర్గంలోని ఆయా మండలాలు, మంథని మున్సిపల్ పరిధిలోని పలు వార్డులకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు శనివారం కాంగ్రెస్‌లో చేరారు. మంథని స్థానిక కన్యకా పరమేశ్వరి కల్యాణ మండపంలో జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో స్థానిక విశ్వబ్రాహ్మణ, నాయీబ్రాహ్మణ, ఉస్మాన్‌పుర వాసులు కాంగ్రెస్‌లో చేరారు. అలాగే మంథని మండలం అక్కపల్లి, వెంకటాపూర్, సిద్దపల్లి, రామగిరి మండల రామయ్యపల్లి, ఆదివారంపేట, ముత్తారం మండలం రామకిష్టాపూర్‌కు నుంచి భారీగా చేరారు. వీరికి మంత్రి శ్రీధర్‌బాబు కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రిని, మున్సిపల్ పాలకవర్గాన్ని ఏడో వార్డు ప్రజలు సన్మానించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, జిల్లా అధికార ప్రతినిధి ఇనుమల సతీశ్, నాయకులు మంథని సురేశ్ ఉన్నారు.

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బొల్లపల్లి శంకర్‌గౌడ్ శనివారం కాంగ్రెస్‌లో చేరారు. మంథని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శంకర్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు శనివారం మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మంత్రి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ప్రవీణ్ కుమార్, రాములు, తిరుపతి, శంకర్, రాజు, సాయి ఉన్నారు. కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ రామగిరి లావణ్య నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారి.. అవస్థల ప్రయాణం



జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్‌లో బంజారాహిల్స్‌గా పేరున్న కృష్ణానగర్, 10 మెగావాట్ల ఎన్టీపీసీ సోలార్‌ప్లాంటును ఆనుకుని ఉన్న రహదారి పూర్తిగా శిథిలమై ప్రమాదరకరంగా మారింది. ఎన్టీపీసీ రామగుండం పునరావాస గ్రామం నర్రాశాలపల్లె ప్రజల కోసం గతంలో నిర్మించిన తారురోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. రోడ్డుపై పెద్దగా గుంతలు ఉండటంతో వర్షం కురిసినప్పుడు గుంతల్లో నీరు నిలిచి పలు వాహనాలు అదుపు తప్పి కిందపడుతున్నారు. కొంతమందికి గాయాలైన ఘటనలు కూడా ఉన్నాయి. ఈ రోడ్డులో నర్రాశాలపల్లె, మల్కాపూర్, జంగాలపల్లె, రామయ్యపల్లె గ్రామాల ప్రజలతో పాటు మూడు ఫంక్షన్ హాల్స్‌కు ప్రధాన రహదారి ఇదే కావడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత మున్సిపల్ అధికారులు, ఎన్టీపీసీ అధికారులు పరిశీలించి రోడ్డు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.